దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 257 | శుక్రవారం 25. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## సర్‌పై పూర్తి స్పష్టత ఇవ్వాలి: పొన్నం ప్రభాకర్



సర్ విషయంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశాలు ప్రజల్లో అనేక ప్రశ్నలను, అనుమానాలను కలిగిస్తున్నాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఓటర్ల జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటం ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి పొన్నం గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత 10 నెలల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న అంశం తాజాగా వెలుగులోకి వచ్చిందని, వారి అభ్యంతరాలు కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ, ఎన్నికల జాబితా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన అంశాలను కూడా ఉన్నట్లుగా తెలుస్తోందని మంత్రి పొన్నం చెప్పారు. తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు కాపాడబడేలా ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## దానం పార్టీ ఫిరాయింపు తప్పే

- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు
- మళ్లీ ఎన్నికలకు వెళ్లాల్సిందే
- పదవితో పాటు పార్టీ మారడం తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘనే 2




**ఉప ఎన్నికకు సిద్ధం**
దానం నాగేందర్ 3

## 'ఓటు చోరీ'తో గెలిస్తే.. ఆ చట్టాలూ చెల్లవు!

- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి
- సీఈసీ అప్రూవర్‌గా మారడం దేశ ప్రయోజనాలకు మంచిది
- ఢిల్లీ మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



## 48 గంటల్లో సీఈసీ రాజీనామా చేయాలి

- జ్ఞానేశ్ కుమార్‌కు కాక్రోచ్ జనతా పార్టీ అల్టిమేటం
- లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రాజీనామా చేసే వరకు తగ్గేది లేదన్న అభిజీత్





# 2030 నాటికి జీరో పావర్టీ

## 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ

- రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణకు మరింత వేగం పెంచాలని నిర్ణయం
- పేదరికం లేని తెలంగాణే లక్ష్యం
- టీఎస్‌డీపీఎస్ బలోపేతం.. ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహణ విభాగం ఏర్పాటు
- జిల్లాల వారీ అభివృద్ధి ప్రణాళికలు.. ఏడు రంగాల వృద్ధి కేంద్రాలకు రూపకల్పన
- ప్రభుత్వం-జీఎఫ్ఎస్టీ భాగస్వామ్యానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని నిర్ణయం

**తొలి సమయం హైదరాబాద్**

తెలంగాణను 2030 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా, 2033 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు సిద్ధమవుతోంది. దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యాలను వేగంగా సాధించేందుకు ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన గురువారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ అంశాలపై చర్చించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి, జీఎఫ్ఎస్టీ ఉపాధ్యక్షుడు ఎస్పీ టక్కర్‌తోపాటు ఆ సంస్థ ప్రతినిధులు, ఆర్థిక-ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక, అమలు వ్యవస్థలను బలోపేతం చేయడం, శాఖల మధ్య

**అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి**
తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలి
చారిత్రక కట్టడాల పరిరక్షణ, ఆదాయ వనరుల పెంపునకు ప్రణాళికలు
అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం 2

## మాజీ సైనికుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**తొలి సమయం హైదరాబాద్**

దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, మాజీ సైనికులకు అండగా నిలవడం పౌర సమాజం, ప్రభుత్వ యంత్రాంగం కనీస బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. మాజీ సైనికులు, వారిపై ఆధారపడిన కుటుంబాల సంక్షేమం, పునరావాసంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి రాష్ట్ర నిర్వహణ కమిటీ 5వ ఉన్నతస్థాయి సమావేశం గవర్నర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనికుల సంక్షేమ పథకాలు, వారి సమస్యల సత్వర పరిష్కారం, ప్రభుత్వ ప్రయోజనాలను సకాలంలో అందించడం తదితర కీలక అంశాలపై ఆయన అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన ఏ ఒక్క మాజీ సైనికుడు లేదా వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూసే దుస్థితి రాకూడదని గవర్నర్ స్పష్టం చేశారు. ఆ దిశగా అధికారులందరూ సమష్టి కృషితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

రక్షణ దళాలకు, పౌర సమాజానికి మధ్య ఉన్న పరస్పర విశ్వాసానికి, కృతజ్ఞతా భావానికి సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి "ఫ్లాగ్ డే ఫండ్" ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. మాజీ సైనికులకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సానుభూతితో, సకాలంలో పరిష్కరించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి పునరావాస కార్యక్రమాల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా సీఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు అందించి, సైనిక కుటుంబాల సంక్షేమానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో తెలంగాణ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు మాట్లాడుతూ.. సైనిక సంక్షేమ బోర్డును మరింత బలోపేతం చేయడానికి, మాజీ సైనికులు, వారి ఆధారితులకు సేవల విస్తరణకు తీసుకుంటున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరం మాజీ సైనికుల సంక్షేమానికి, నిధుల వినియోగానికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించిన నిర్వహణ కమిటీ వాటన్నింటికీ ఆమోదముద్ర వేసింది. లోక్‌భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిషోర్, రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం ఎవరు చేసినా వారు ఎంతటి వారైనా వదలబోం

- మాజీ మంత్రి హరీశ్ రావు
- కాంగ్రెస్ నేతలు చేసిన క్షుద్రపూజల ఆరోపణలపై కోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి
- పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ అద్దంకి ఇప్పటికే లీగల్ నోటీసులు
- వారి వద్ద నుంచి స్పందన లేకపోవడంతో కోర్టులో పరువు నష్టం దావా






## బైక్ ఢీకొని ఎస్సై మృతి

గణేష్ నిమజ్జనోత్సవాల వేళ తీవ్ర విషాదం
చికిత్స పొందుతూ కొత్తగూడెం టూ-టౌన్ ఎస్సై మృతి 3
ఎస్ఐ కుటుంబానికి అండగా ఉంటామని సీఎం హామీ

## 'చేయూత' దరఖాస్తుల పరిశీలనకు గడువు పొడిగింపు

## 22ఏ భూముల రిజిస్ట్రేషన్లకు గ్రీన్‌సిగ్నల్




- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులున్న ప్లాట్లకు అవకాశం
- 22ఏ జాబితాలో ఉన్నా ఆమోదిత లేఅవుట్లకు రిజిస్ట్రేషన్లు
- తక్షణమే అమల్లోకి ప్రభుత్వ ఆదేశాలు
- ప్లాట్ల యజమానులు, గృహ కొనుగోలుదారులకు ఊరట

## రోడ్డు ప్రమాదాల నివారణకు కీలక నిర్ణయం

టీజీ-టీమార్స్' ఏర్పాటు 2
జీవో 135 విడుదల చేసిన సీఎస్



## ఎన్‌సీడీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం

### జిల్లా ప్రోగ్రామ్ ఎన్‌సీడీ అధికారి డాక్టర్ మారుతి నందన్ గౌడ్



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 24**

ఈ రోజు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలతో మరియు ఆరోగ్య ఉప కేంద్రము ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో ఎన్‌సీడీ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మారుతి నందన్ గౌడ్ సార్ గారు వారు మాట్లాడుతూ ఎన్‌సీడీ స్క్రీనింగ్, అర్హులైన వారికి ట్రీట్మెంట్ ప్రారంభం, క్రమం తప్పకుండా ఫాలోఅప్ నిర్వహించడం, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నదియా సాదత్, ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, హెల్త్ సూపర్వైజర్ స్వరూప్ రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బునియాదిపురంలో 16 మందికి పెన్షన్ ఆమోదం



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 24**

వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్ ఫైనల్ వెరిఫికేషన్ పూర్తి బునియాదిపురం గ్రామంలో వితంతు మరియు ఒంటరి మహిళలకు సంబంధించిన పెన్షన్ ఫైనల్ వెరిఫికేషన్ ఈరోజు నిర్వహించారు. ఈ ప్రక్రియలో అర్హత పొందిన 16 మందికి పెన్షన్ ఆమోదం లభించింది. గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ గారు కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ, అర్హులైన వారికి పెన్షన్ మంజూరు ప్రక్రియను ఫైనలైజ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, భరత్, సహదేవుడు, అలీమా మాబ్, గ్రామస్తులు మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే లక్ష్యం. ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యం బునియాదిపురం అభివృద్ధి దిశగా మరో అడుగు.

## గణపతికి ఘన వీడ్కోలు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా నాయకులు ప్రత్యేక పూజలు



**తొలి సమయం,వనపర్తి, సెప్టెంబర్ 24**

నిమజ్జనాన్ని పురస్కరించుకుని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పలు గణపతి విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన మహాగణపతిని దర్శించుకున్న అఖిలపక్ష బృందానికి నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అక్కడ పూజ అనంతరం హనుమాన్ టేకిడి, సాయినగర్ కాలనీ, జింగిడిపురం తదితర ప్రాంతాల్లోని గణపతి విగ్రహాలను దర్శించుకుని పూజలు చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి, సాయికుమార్, శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సీడ్ బాల్స్ తయారీ..

### ప్రకృతి పరిరక్షణకు మరింత బలం చేకూర్చే విధంగా గ్రామీణ మహిళా సంఘాలు, యువతను భాగస్వాములను చేస్తున్నామని, పేర్కొన్న నిర్వాహకులు,

**తొలి సమయం (మహబూబాబాద్) మలకల పెల్లి సెప్టెంబర్ 24:**

ప్రకృతి పర్యావరణ రక్షణ ధ్యేయంగా గ్రామీణ మహిళా సంఘాలు యువతను భాగస్వామ్యం చేస్తున్నామని, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ 3, ఆధ్వర్యంలో ఇంఫ్యాక్ట్ ఐ సి ఎఫ్ క్లబ్ బొమ్మ గాని నరసింహారావు తెలిపారు, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ఇంఫాక్ట్ ఐ సి ఎఫ్ క్లబ్ బొమ్మగాని ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ కార్యక్రమం నిర్వహించారు. ములకలపల్లి



గ్రామంలోని అటవీ మరియు ప్రభుత్వ స్థలాల్లో సీడ్ బాల్స్ ను చల్లే కార్యక్రమన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి కళావతి ఉపసర్పంచ్ రావుల మౌనిక గ్రామపంచాయతీ కార్యదర్శి డి డబ్ల్యు సి ఆర్ ఏ మహిళా సంఘాల సభ్యులు మరియు ఇన్పాక్ట్ ఐసిఎఫ్ క్లబ్ చైర్మన్ నరసింహారావు మరియు సబ్యులు కలిసి నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో




తెలుగు తల్లి గ్రూప్ వైష్ణవి గ్రూప్ సే హా గ్రూప్ లకు చెందిన డి డబ్ల్యు సి ఆర్ ఏ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు సీడ్ బాల్స్ ను అటవీ మరియు ప్రభుత్వ కాలి స్థలాల్లో చల్లారు.. ఈ కార్యక్రమంలో ఐసిఎఫ్ క్లబ్ సభ్యులు దొంతగాని నాగేశ్వరరావు చింత శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరులో ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల వసూలు

### ఎంఈఓకు ఫిర్యాదు చేసిన సిపిఎం

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 24**

పెబ్బేర్ లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధన కనుగుణంగా ఫీజులు వసూలు చేయడం లేదని ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంఈఓ గారికి దపదపాలుగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంఈఓ గారు ప్రైవేట్వి ద్యాసంస్థలకు ఫీజులను డిస్పే లో పెట్టాలని నోటీసులు ఇచ్చారు నోటీసులకు అనుగుణంగా ఫీజులను డిస్పే లో పెట్టినట్టుగా ఎంఈఓ కొన్నివిద్యాసంస్థలు రాత పూర్వకంగా నివేదిక అందజేశారు ఆ నివేదికలో ఈ క్రింద సూచించినట్లు ఈ క్రింద సూచించినట్టు ఫీజులు వసూలు చేస్తున్నామని తెలియజేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ విద్యా సంవత్సరం నర్సరీకి 10000 శ్రీన్సె11,000 యూకేజీ కి 12000 ఒకటవ తరగతికి 13000 రెండవ తరగతి 14000 మూడవ తరగతికి 15000 నాలుగో తరగతికి 16,000 5వ



TRSMA
Pebbair & Srirangapur Mandals
School Fee Structure... 2025-26

| | |
|---|---|
| Nursery... | 10000 |
| LKG... | 11000 |
| UKG... | 12000 |
| Class 1....... | 13000 |
| Class 2.... | 14000 |
| Class 3...... | 15000 |
| Class 4........ | 16000 |
| Class 5......... | 17000 |
| Class 6........ | 19000 |
| Class 7....... | 21000 |
| Class 8....... | 23000 |
| Class 9........ | 25000 |
| Class 10...... | 28000 |

ప్రయివేటు పాఠశాలల యజమాన్యం ప్రకటించిన తరగతులవారిగా ఫీజుల వివరాలు.

తరగతికి 17,000 ఆరవ తరగతికి 19,000 ఏడవ తరగతికి 21000 8వ తరగతికి 23,000 9వ తరగతికి 25000 పదవ తరగతికి 28 వేల రూపాయలు తీసుకుంటున్నారు ఫీజులు తీసుకుంటున్నట్లు ఎంఈఓ గారికి ప్రవేట్ విద్యా సంస్థల యజమానులు వివరాలు ఇవ్వడం జరిగింది కానీ మేము విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వివరాలు సేకరిస్తే ఎంఈఓ కి ఇచ్చిన వివరాలకంటే ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారు వసూలు చేసిన అధిక ఫీజులను వెంటనే విద్యార్థి తల్లిదండ్రులకు తిరిగి ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు సిపిఎం మాజీ ఎంపీటీసీ జి బాలయ్య సిపిఎం నాయకులు ఆర్ భాస్కర్ ఉషన్న తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు

## పిడుగుపాటు నేపథ్యంలో ప్రజలకు అవగాహన-పెబ్బేరు ఎస్సైవెంకటేష్ గౌడ్

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 24**

పెబ్బేరు ఎస్ఐ గారి ఆధ్వర్యంలో పాతసుగూరు మరియు బునాదిపురం గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగినజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఎవరితోనూ ఓటీపీ , ఎటిఎం పిన్ , సీవీవ్ , బ్యాంక్ వివరాలు మరియు ఇతర



వ్యక్తిగత సమాచారాన్నిపంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఫోన్ కాల్స్ మరియు ఇతర సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని



తెలిపారు. ప్రజలుఅప్రమత్తంగా ఉండి, సైబర్ మోసాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ గారు సూచించారు.

## ప్రజలకు బహుముఖ ప్రయోజన సహాయ సహకారాలు అందిస్తున్న సమ్మయ్య గౌడ్

### - ప్రజలు నన్ను ఆదరించడం నాకు ఎంతో తృప్తి నిస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేసిన సమ్మయ్య గౌడ్

**తొలి సమయం మహబూబాబాద్/కేసముద్రం, సెప్టెంబరు 24:**

ఉప్పరపల్లి కాళోజి నగర్‌లో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆడబిడ్డలకు కోలాటం డ్రెస్సులను కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు నన్ను ఆదరించడం నాకు తృప్తి నిస్తుందన్నారు కాళోజి నగర్ గణేష్ మిత్రమండలి ఉత్సవాల్లో పాల్గొన్నారు గతేడాది గణేష్ ఉత్సవాలకు హాజరైన సమ్మయ్య గౌడ్.. ఆడబిడ్డలు కోలాటం ఆడుతుండటాన్ని చూసి వచ్చే ఏడాది కోలాటం డ్రెస్సులు అందిస్తానని అప్పట్లో మాట ఇచ్చారు. ఏడాది గడిచినా ఆ మాటను గుర్తుపెట్టుకుని, ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం డ్రెస్సులను బహుకరించారు. దీంతో ఆడబిడ్డలు, మిత్రమండలి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. గణేష్ ఉత్సవాల్లో భక్తి కార్యక్రమాలతో పాటు కోలాటం



వంటి సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్స హించాల్సిన అవసరం ఉందన్నారు. ఆడబిడ్డలు ఉత్సా హంగా పాల్గొంటూ మన సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయమని తెలిపారు.

**"ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు"**

గతేడాది గణేష్ ఉత్సవాలకు వచ్చిన సందర్భంగా సమ్మయ్య గౌడ్ ఆడబిడ్డలకు కోలాటం డ్రెస్సులు అందిస్తానని చెప్పారని, ఈ ఏడాది అదే మాట ప్రకారం డ్రెస్సులు బహుకరించడం ఆనందంగా ఉందన్నారు. మాట ఇచ్చి మర్చిపోకుండా ఏడాది తర్వాత కూడా గురు పెట్టుకుని నెరవేర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్సవాలకు అందించిన సహకారానికి సమ్మయ్య గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**అలాగే జెనిగల అనూష--అనిల్ కుమార్ శాశ్వత సౌండ్ సిస్టం (డీజే)ను అందించారు.**

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి, ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, కాళోజి నగర్ గణేష్ మిత్రమండలి అధ్యక్షులు ఆవుల రాజు (చందు), ఉపాధ్యక్షులు జెనిగల నరేష్, కార్యదర్శి గంగరబోయిన శ్రీను, కమిటీ సభ్యులు ఏర్పుల కృష్ణమూర్తి, జెనిగల నవీన్, ఆవుల సంతోష్, ఏర్పుల కుమారస్వామి, ఏర్పుల వెంకన్న, ఆవుల నవీన్, యాస వెంకట్రెడ్డి, కొమ్మనబోయిన రంజిత్, శాగంటి రాములు, గోనె మోహన్ రెడ్డి, మెండె రాకేష్, ఏర్పుల మహేష్, బోనగిరి యాకస్వామి, అల్లి రమేష్, నల్లగొండ ప్రభాకర్, ఆవుల శ్రీను, జెనిగల పిచ్చయ్య, బోనగిరి వీరయ్య, యానాల శ్రీను, జెనిగల వీరయ్య, నల్లగొండ సత్తయ్య, తోట బిక్షపతి, అల్లం శివ, జెనిగల కనకయ్య, ఆవుల కట్టయ్య, బోనగిరి రాగయ్య, నల్లగొండ మహేష్, మరాటి కొమురయ్య, బోనగిరి సారయ్య, ఏసల్ల సతీష్, ఆవుల కొమురయ్య, రాజు, యాకయ్య, సురేష్, సాయిలు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ చేసిన చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న దంపతులు

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 24:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు రేకుల తండాలో శివపుత్ర యూత్ అసోసియేషన్, యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక నిమజ్జనం సందర్భంగా మహిళలకు కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు బానోత్ సునీత వెంకన్న 130 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ శివపుత్ర యూత్ అసో సియేషన్ సభ్యులను అభినందించారు. ఆడపడుచులకు చీరలను అందించడం ఆనం దంగా ఉందని తెలిపారు. నిమజ్జన కార్య క్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతా వరణంలో నిర్వహించాలని ఆకాంక్షించారు.





## ఉప్పరపల్లిలో నీటి సమస్యను తొలగించాలి

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 24:**
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఎంసీపీఐయు పార్టీ- ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ హమాలి అధ్యక్షులు పలుస సంపత్ అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామానికి గత 45 రోజుల కాలం నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, గ్రామంలో సుమారు 5,000 మంది జనాభా గలరని, గృహ అవసరాల నిమిత్తం ఉపయోగపడేటువంటి ఇట్టి నీరు రాకపోవడం మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టింపు లేకుండా వ్యవహరించడం జరుగుతుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గ్రామానికి నీళ్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అట్టి నీళ్లు గనుక రానిచో గ్రామ ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంకల శ్రీనివాస్, కంకల మల్లేశం, కంకల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నల భూదానం.. పీహెచ్‌సీకి ప్రాణదానం.

**ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో చల్లసముద్రం పంచాయతీకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.**




**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 24:**
ఇల్లందు రూరల్: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చల్లసముద్రం గౌడ సంఘం పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవతో చల్లసముద్రం పంచాయతీకి ప్రభుత్వం నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మంజూరు చేసింది. అయితే పీహెచ్‌సీ భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో పనుల ప్రారంభంలో జాప్యం ఏర్పడింది. ఈ విషయం గుర్తించిన చల్లసముద్రం గౌడ సంఘం నాయకులు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తమ సంఘానికి చెందిన సుమారు ఎకరం భూమిని ఆసుపత్రి నిర్మాణానికి దానంగా ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. గౌడ సంఘం పెద్దల నిర్ణయంతో చల్లసముద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 20 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. ఇప్పటివరకు సాధారణ, అత్యవసర వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, పీహెచ్‌సీ అందుబాటులోకి వస్తే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజారోగ్యం కోసం విలువైన భూమిని స్వచ్ఛందంగా దానం చేసేందుకు ముందుకు వచ్చిన చల్లసముద్రం గౌడ సంఘం పెద్దల నిర్ణయాన్ని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం సంఘం తీసుకున్న నిర్ణయం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి రూ.10 వేల ఆర్థిక సహాయం.

**పేద కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్ దండు సారయ్య.**



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 24:**
ఇల్లందు: పట్టణంలోని జేకే కాలనీలో క్యాన్సర్‌తో బాధపడుతున్న శ్రీవల్లి కుటుంబానికి ఇల్లందు మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీవల్లి వైద్య పరీక్షలు చేయించుకోగా క్యాన్సర్ మూడో దశలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న కుటుంబానికి క్యాన్సర్ చికిత్స భారం కావడంతో, విషయం తెలుసుకున్న దండు సారయ్య స్పందించి తన వంతు సహాయంగా రూ. 10 వేల నగదును అందించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. చికిత్స కొనసాగించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శ్రీవల్లి చికిత్సకు మరింత ఆర్థిక సహాయం అవసరమున్నందున దాతలు, సేవా సంస్థలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమకు తోచినంత సాయం అందించాలని కోరారు. బాధితురాలి చికిత్సకు సహాయం చేయదలచిన వారు ఫోన్‌పే/గూగుల్‌పే: 93915 22612 నంబర్‌కు ఆర్థిక సహాయం అందించాలని దండు సారయ్య విజ్ఞప్తి చేశారు.




# వినాయకుడి లడ్డూ వేలంలో రూ.35 వేల పలికిన లడ్డూ.

**వేలంలో దక్కించుకున్న వేముల రాకేష్**

**-- చీరను దక్కించుకున్న భార్య పూజ.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 24:**
ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని జేకే కాలనీలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలం పాట భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా జరిగింది. ఈ వేలం పాటలో వేముల రాకేష్ రూ. 35 వేలతో వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా జేకే కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలం పాటలో వేముల రాకేష్



రూ. 35 వేలతో లడ్డూను సొంతం చేసుకున్నారు. అలాగే ఆయన భార్య వేముల పూజ కూడా వేలం పాటలో పాల్గొని వినాయకుడికి సమర్పించిన చీరను దక్కించుకున్నారు. దంపతులు ఇద్దరూ వినాయకుడి ప్రసాదాలను వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకున్న గణనాథుడి లడ్డూ, చీరను వేలం ద్వారా దక్కించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వేముల రాకేష్, పూజ తెలిపారు. భక్తితో నిర్వహించిన వేలం పాటలో పాల్గొని వినాయకుడి ప్రసాదాన్ని పొందడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. జేకే కాలనీలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తుల సందడి, పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలతో ఘనంగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు. లడ్డూ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అధిక వడ్డీపై అవగాహన

**మేనేజర్ కోటయ్య.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 24:**
ఇల్లందు: ఇల్లందు పట్టణ ప్రాంతంలోని ఉద్యోగులు, వ్యాపారులు, పదవీ విరమణ పొందిన వారు, 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు తమ పొదుపులను సురక్షితంగా పెట్టుబడి పెట్టేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బ్యాంకు ప్రతినిధులు కోరుతున్నారు. అన్ని బ్యాంకులతో పోలిస్తే డిపాజిట్లపై తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ఇది ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకుగా పేర్కొంటూ, పొదుపులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు తదితర బ్యాంకింగ్ సేవలపై ఆసక్తి ఉన్న వారు సమీపంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖను



సంప్రదించి వడ్డీ రేట్లు, నిబంధనలు, పథకాల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ సమాచారాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు తెలియజేసి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# వర్షాల వల్ల పెచ్చులూడిన ఇంటి పైకప్పు

- తప్పిన పెను ప్రమాదం
- ఆదుకోలంటూ అధికారులను వేడుకలు

**లి సమయం: (మహబూబాబాద్), సెప్టెంబర్ 24;**
ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ఇంటి పైకప్పు కూలి, ఇంట్లో వస్తువులు పాడైపోయినందున ఘటన కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ లో చోటు చేసుకుంది. ఇటీవల కురుస్తున్న వర్షాల కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని లక్ష్మీ నగర్ కు చెందిన వితంతువు అయిన చారి వెంకటమ్మ కు చెందిన ఆర్ సి సి ఇంటి యొక్క పైకప్పు ఊడి పడింది. ఆ సమయంలో ఆ గదిలో ఎవరు ఉండకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు, వంట సామాన్లు వంటి కొన్ని వస్తువులు పూర్తిగా పాడైపోయినవి. ప్రస్తుతం ఇల్లు ఎప్పుడు పూర్తిగా కూలిపోతుందో అని ప్రమాద భయంతో బయట ఉండాల్సి వస్తోందనీ , నిరుపేద దళిత వితంతువు అయినా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కేసముద్రం మున్సిపాలిటీ అధికారులకు, ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.





# గణనాథులకు ఘన స్వాగతం

- నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు
- ప్రశాంత వాతావరణంలో తరలింపు.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 24:**
ఇల్లందు, గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులకు ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇల్లందు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు స్వాగతం తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకున్న గణేష్ విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో పాత బస్టాండ్ ప్రాంతానికి తీసుకువచ్చారు. అక్కడ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విగ్రహాలను స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లారీల వద్దకు తరలించారు. అక్కడి నుంచి గణేష్ విగ్రహాలను భద్రాచలం గోదావరి నదిలో నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక వాహనాల్లో తరలించే ఏర్పాట్లు చేపట్టారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛ్నీయ ఘటనలు చోటు




చేసుకోకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ యు. వెంకన్న బాబు, సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు. గణేష్ విగ్రహాల తరలింపు సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ ్కుండా అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్ర ్మంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణమిత్ర డానియల్, మున్సిపల్ కమిషనర్ సందీప్, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తజనులు తదితరులు పాల్గొ న్నారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వ హించిన అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథులను నిమజ్జనానికి తరలించారు.

## గణేష్ నిమజ్జనం సేవల్లో హైడ్రా

భక్తిశ్రద్ధలతో పూజలనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమానికి నగర ప్రజలు సిద్ధమౌతున్నారు. ఇప్పటికే కొన్ని విగ్రహాలు నిమజ్జనం పూర్తి చేయగా.. శుక్రవారం ప్రధాన నిమజ్జన ఘట్టం ప్రారంభం కానుంది. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా హైడ్రా ఏర్పాట్లు చేసింది. కూకట్ పల్లి ఐడీఎల్ చెరువు అభివృద్ధి పనులు పూర్తవ్వనప్పటికీ.. గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా.. ఏకంగా 25 అడుగుల మేర చెరువును తవ్వి నిమజ్జనాలు సాఫీగా సాగేలా ఏర్పాట్లు చేసింది హైడ్రా. ఈ ఏర్పాట్లు ఇలా ఉండగా.. హుస్సేన్‌సాగర్‌తో పాటు నిమజ్జనం పెద్ద సంఖ్యలో జరిగే చెరువులలో హైడ్రా స్విమ్మర్లను రంగంలోకి దించింది. హుస్సేన్‌సాగర్లో మూడు షిఫ్టులలో చెరి 50 మంది చొప్పున మొత్తం 150 మంది స్విమ్మర్లను అందుబాటులోకి తెచ్చింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో 84 మంది స్విమ్మర్లను విధుల్లో ఉంచింది. వీరికి అదనంగా 51 డీఆర్ ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా



మిగతా శాఖలతో కలిసి హైడ్రా చర్యలు తీసుకుంటోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## భయంతో మంచి ప్రాజెక్ట్ వదులుకోవడం

# సిగ్గుగా అనిపించింది..

### రాధికా ఆప్టే ఆసక్తికర కామెంట్స్



సినిమాల్లో బోల్డ్ సీన్లు చేయడం, ఆన్-స్క్రీన్ రొమాన్స్ గురించి మాట్లాడటం బయటకు చాలా సాధారణంగా కనిపించినా, దానివల్ల నటీమణులు ఎదుర్కొనే మానసిక క్షోభ చాలా తీవ్రంగా ఉంటుందని నటి రాధికా ఆప్టే తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్‌లో ఎదురైన భయానక అనుభవాలను పంచుకున్నారు. గతంలో తాను నటించిన ఓ సినిమాకు సంబంధించిన ఇంటిమేట్ సీన్ లీక్ కావడంతో.. నాలుగు రోజుల పాటు ఇంటి నుంచి కాలు బయటపెట్టలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. ఆ లీక్ కారణంగా తన వ్యక్తిగత జీవితం ఎంతగా ప్రభావితమైందో చెబుతూ.. తన స్టైలిస్ట్ డ్రైవర్ ఆ వీడియోను చూసి తనను విచిత్రంగా చూడటం, అపార్ట్‌మెంట్ వాచ్‌మ్యాన్ కూడా దాని గురించి మాట్లాడటం తనను తీవ్రంగా భయపెట్టాయని చెప్పారు. ఒంటరిగా అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఆ సమయంలో డోర్‌బెల్ మోగితే ఎవరో ఏమర్శించడానికి వస్తున్నారేమోనన్న టెన్షన్‌తో గడిపినట్లు తెలిపారు. ఆ క్లిష్ట సమయంలో తన డ్రైవర్, స్పాట్ బాయ్‌ను పిలిచి పరిస్థితిని వివరించి, మీకు అభ్యంతరం లేకపోతేనే నన్ను రక్షించండి అంటూ ధైర్యంగా మాట్లాడానని, వాళ్ళు తోడుగా నిలవడంతోనే తనకు భద్రతా భావం కలిగిందని రాధిక గుర్తు చేసుకున్నారు. అలాగే, కేవలం వ్యక్తిగత విషయాలే కాకుండా.. ఒకసారి తన కుటుంబానికి ప్రమాదం జరుగుతుందనే భయంతో తాను నిజంగా చేయాలనుకున్న ఓ మంచి ప్రాజెక్ట్‌ను కూడా వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. జీవితంలో ఎప్పుడూ భయంతో నిర్ణయాలు తీసుకోని తాను, ఆనాడు అలా చేయడం చాలా సిగ్గుగా అనిపించిందని తెలిపారు.

## రూ. 100 కోట్ల వసూళ్లు..

# 'మండాడి' టీమ్‌పై కమల్ హాసన్ ప్రశంసలు!



ప్రముఖ నటుడు సూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మండాడి' ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల వసూళ్లను రాబట్టి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, లెజెండరీ నటుడు కమల్ హాసన్ ఈ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మత్స్యకారుల జీవితాలు మరియు సంప్రదాయ పడవ రేసుల (పాయ్ మార పడగు) నేపథ్యంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూరితో పాటు సుహాస్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 10న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ. 109.25 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించింది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన కమల్ హాసన్ చిత్రబృందానికి కలుసుకుని సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు.

ఇక కమల్ హాసన్‌ను కలవడం తన జీవితంలో మరువలేని క్షణమని హీరో సూరి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. "డాక్టర్ కమల్ హాసన్ సర్, మీ నిస్వార్థమైన ప్రేమ, శక్తివంతమైన మాటలు, దీవెనలు మా మండాడి ప్రయాణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి" అంటూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు మతిమారన్ పుగళేంది కూడా స్పందిస్తూ, సినిమా రంగంలో సీనియర్ విద్యార్థి, నిరంతరం స్ఫూర్తినిచ్చే కమల్ హాసన్‌ను కలవడం సంతోషంగా ఉందని, తమ చిత్రాన్ని అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో ప్రతినాయక పాత్రలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ మాట్లాడుతూ, కొన్ని క్షణాలు మనల్ని నిశ్చేష్టులను చేస్తాయి. నట దిగ్గజం కమల్ హాసన్ సర్ పక్కన నిలబడటం నా కల సాకారమైన క్షణం అంటూ తన ఆనందాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు.

## ఆనంది 'గరివిడి లక్ష్మి' సెకండ్

# సింగిల్‌కు ముహూర్తం ఫిక్స్



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ఆనంది ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గరివిడి లక్ష్మి'. 1990లలో ఉత్తరాంధ్ర జానపద కళారూపమైన బుర్రకథను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన లెజెండరీ కళాకారిణి గరివిడి లక్ష్మి జీవిత కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. గౌరీ నాయుడు జమ్ము దర్శకత్వం వహిస్తుండగా.. నరేశ్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ సింగిల్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్‌తో పాటు సరికొత్త పోస్టర్‌ను వదిలారు. 'కొండ కోన కోరసు పాడే' అంటూ సాగే ఈ రెండో పాటను సెప్టెంబర్ 25న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఆనంది పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీ ధరించి, చేతికి గాజులు, జడలో పూలతో పంట పొలాల్లో ఎంతో ఉత్సాహంగా గెంతులేస్తూ నడుస్తున్న లుక్‌లో కనిపించి కట్టిపడేసింది. కాగా.. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. పల్లెటూరి వాతావరణం, జానపద కళాకారుల జీవిత నేపథ్యంతో తెరకెక్కుతుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి.

## ఈ చిత్రంలో భాగం కావడం

# నాకు గర్వకారణం..

### అద్భుతమైన అనుభవాన్ని పొందా: కీర్తి సురేష్



కోలీవుడ్‌లో తిరుగులేని ముద్ర వేసుకున్న కీర్తి సురేష్ మరో సంచలన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న మూవీ 'దోరతి' . ఇది. ఆయన కెరీర్‌లోనే పదవ ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ డ్రామాలో కీర్తి సురేష్ ఇప్పటివరకు ఎప్పుడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతారంలో కనిపించబోతోంది. శిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్, జియో స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా స్వరాలు సమకూర్చగా, సెప్టెంబర్ 25న ఈ సినిమా గ్రాండ్‌గా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో పాల్గొన్న కీర్తి సురేష్ ఎమోషనల్ కామెంట్స్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా విశేషాలను పంచుకుంటూ.. "కార్తీక్ సుబ్బరాజ్ గారు నాకు ఈ సినిమా కథా సారాంశాన్ని పంపారు.

ఆ స్టోరీ లైన్ చదవగానే నాకు విపరీతంగా నచ్చింది, క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే ఈ ప్రాజెక్ట్‌లో నటించడానికి అంగీకరించాను. ఈ గొప్ప చిత్రంలో నేను కూడా ఒక భాగం కావడం నాకు నిజంగా ఎంతో గర్వకారణంగా ఉంది. ఈ సినిమా కోసం పనిచేస్తున్న ప్రతి క్షణం నాకు ఒక లెర్నింగ్ ప్రాసెస్‌లా అనిపించింది. షూటింగ్ సమయంలో కార్తీక్ గారి నుండి చాలా విషయాలు నేర్చుకున్నాను, అలాగే నా సినీ కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోయే అద్భుతమైన అనుభవాన్ని పొందాను" అంటూ తన మనసులోని సంతోషాన్ని పంచుకున్నారు. అంతేకాకుండా సినిమా టైటిల్ గురించి చెబుతూ.. దోరతి అంటే దేవుని వరం అని అర్థం. ఈ సినిమా కూడా ప్రేక్షకులందరికీ దేవుడు ఇచ్చిన వరంలాగే ఉంటుంది, థియేటర్లలో ఈ అనుభూతి కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది' అని కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది.



## 'జార్జ్‌క్రిష్' సినిమాలో శర్వానంద్‌కు జోడీగా మానస వారణాసి

టాలీవుడ్‌లో దూసుకుపోతున్న యంగ్ బ్యూటీ మానస వారణాసి మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను తన ఖాతాలో వేసుకుంది. 'దేవకి నందన వాసుదేవ' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు, రీసెంట్‌గా వచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీతో భారీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇలా వచ్చిన రెండు సినిమాలతోనే యూత్‌లో భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. అయితే గత కొంతకాలంగా ఈ భామ టాలీవుడ్‌లో మరో స్టార్ హీరో సరసన నటించబోతుందంటూ జోరుగా ప్రచారం సాగింది. తాజాగా, ఆ రూమర్స్‌ను నిజం చేస్తూ మేకర్స్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. టాలెంటెడ్ హీరో శర్వానంద్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జార్జ్‌క్రిష్' చిత్రంలో హీరోయిన్‌గా మానస వారణాసి ఎంపికైనట్లు మేకర్స్ ప్రకటించారు. "ఒక రిఫ్రెషింగ్ కపుల్‌ను రాబోయే సంక్రాంతి స్పెషల్ ఎంటర్‌టైనర్‌లో బిగ్ స్క్రీన్‌పై చూసేందుకు సిద్ధంకండి" అంటూ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శ్రీను వైట్ల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర, అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఫుల్ లెంత్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది పొంగల్ కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు.

## యూఎస్‌లో నాని

# మేనియా..

### ప్రీమియర్ల ముందే మిలియన్ డాలర్ల క్లబ్‌లో 'ది ప్యారడైజ్'



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రం విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉండగా, ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యంగా ఉత్తర అమెరికాలో ప్రీమియర్ షోల కోసం జరిగిన అడ్వాన్స్ సేల్స్ ద్వారానే ఈ చిత్రం ఇప్పటికే 1.1 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 10.52 కోట్లకు పైగా) మార్క్‌ను అధిగమించింది. విడుదలకు ముందే ఈ స్థాయిలో వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. నాని, శ్రీకాంత్ ఓదెల ద్వయంపై ఈ స్థాయిలో అంచనాలు ఏర్పడటానికి ప్రధాన కారణం వీరి గత చిత్రం 'దసరా' సాధించిన అద్భుత విజయం. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించడంతో పాటు, విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. దీంతో అదే కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్'పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. 'దసరా'కు పూర్తి భిన్నమైన కథ, నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కినట్లు ప్రచారం జరుగుతుండటం, నాని కూడా తన కెరీర్‌లో మరో విలక్షణమైన పాత్రలో కనిపించనుండటంతో సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...